తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం 10 ఏప్రిల్ 2024 | పేజీలు : 08





# బిల్లైతున్న కార్మికులు




## పిట్టల్లా రాలుతున్న భవన నిర్మాణ రంగ కూలీలు

- చట్టబండలవుతున్న కార్మిక చట్టాలు
- ఓవైపు పేదోడి చావుకు 'రేటు' కడుతున్న బిల్డర్లు...
- కాసులకు కక్కుర్తి పడుతున్న అధికారులు...!?
- రాజకీయాలపై రాష్ట్ర సర్కారుకున్న ఆసక్తి... రాజ్యాంగ వ్యవస్థలపై లేదంటున్న ప్రజా సంఘాలు

**శేరిలింగంపల్లిలో భవన నిర్మాణరంగం 'మూడు అపార్ట్మెంట్లు...6 అంతస్తులు' అన్న చందంగా ప్రపంచంతో పోటీపడి మరి పరుగులెత్తుతుంది! ఎంతలా అంటే యావత్ తెలంగాణ రాష్ట్రంలో మరే ప్రాంతంలోనూ ఇంత భారీ స్థాయిలో... ఎంతో ఖరీదైన అధునాతన భవన నిర్మాణ వ్యవస్థ ఊపందుకుందంటే అతిశయోక్తి కాదు!! ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినప్పటికీ మ్యాన్ పవర్ లేనిదే వ్యవస్థ కొనసాగదనేది అనుభవం చెప్తున్న వాస్తవం. భవన నిర్మాణరంగ వ్యవస్థలో ఉపాధిని వెతుక్కుంటున్న వివిధ రాష్ట్రాల ప్రజలు ఆయా ప్రాంతాల గుత్తేదారులు, కాంట్రాక్టు వ్యవస్థలద్వారా చట్టబద్ధంగా భవన నిర్మాణ కార్మికులుగా సంబంధిత రంగంలోకి అడుగిడకుండా లోపాయికారి ఒప్పందాల పుణ్యమా అని తెలుగు రాష్ట్రాలకు అక్రమ రవాణా అవుతుండడం గమనార్హం!!!**

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 09 (జనంసాక్షి) :**
కార్మిక చట్టాలు బిల్డర్లకు... ధనవంతులకు... అధికార దర్పానికి... ప్రభుత్వ పెద్దలకు చుట్టాలవుతుండడంతో పేదలు, కార్మికులపట్ల చట్టబండలుగా మారుతున్నాయనేది నిర్వివాదాంశం. ప్రతి యేడు సీజనల్ గా వచ్చే దీపావళి పండుగకు ఓ క్రాకర్ షాపును ప్రారంభించాలంటే... పోలీస్ వ్యవస్థ, ఫైరింగ్ డిపార్ట్మెంట్, రెవెన్యూ వ్యవస్థ, నగరంలో అయితే జిహెచ్ఎంసి, పట్టణాల్లో అయితే మున్సిపాలిటీ, షాపును ప్రారంభించే ప్రాంతంలోని కాలనీ అసోసియేషన్ తో ఎన్ఓసి తదితర సవా లక్ష కొర్రీలను వేసే ప్రభుత్వ యంత్రాంగం కీలకమైన భవన నిర్మాణ రంగంలో ఓ కార్మికుడిగా స్థిరపడుతున్న వ్యక్తి జీవితానికి భద్రతను, భరోసాను కల్పించాల్సిన లేబర్ కమిషనర్ కార్యాలయాలు సెటిల్మెంట్ అడ్డాలుగా మారి సామాన్యుడి జీవితంతో చెలగాటమాడుతున్నాయనే విమర్శలు చాలా కాలంగా వెల్లువెత్తుతున్నాయి. సమకాలీన వ్యవస్థలో భవన నిర్మాణ రంగంలోని ఏ ఒక్క కార్మికుడికి లేబర్ కమిషనర్ కార్యాలయం నుండి పూర్తిస్థాయి న్యాయం దక్కిన దాఖలాలు ➤ మిగతా 2లో..

## లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉగాది వేడుకలు

**ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీ నారాయణ**

**కీసర, ఏప్రిల్ 09 (జనంసాక్షి) :**
శ్రీ కోధి నామ సంవత్సరంలో భక్తులు, ప్రజలు ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఆనందంగా సంతోషంగా జీవించాలని కోరుకుంటున్నట్లు శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీ నారాయణ తెలుపుతూ ఉగాది శుభకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ మన తెలుగు నూతన సంవత్సరం సందర్భంగా మంగళవారం శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి వారికి ఆనవాయితి ప్రకారం, ఉగాది పచ్చడి కుండను, ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీ నారాయణ స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం ఉగాది పచ్చడిని ప్రసాద వితరణగా భక్తులకు పంపిణీ చేశారు. పెద్ద ఎత్తున స్వామి వారిని భక్తులు



దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త శ్రీహరి పాల్గొన్నారు.

### ప్రజలంత సుఖసంతోషాలతో,
## ఆయురారోగ్యాలతో ఉండాలి

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



**తాండూరు ఏప్రిల్ 9(జనంసాక్షి) :** శ్రీక్రోదినామ తెలుగు నూతన సంవత్సరం లో ప్రజలంత సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాల తో ఉండాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఆలయం, భద్వేశ్వర రథచక్రాలకు ప్రత్యేక పూజల అనంతరం జాతర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ క్రోధి నామ సంవత్సరంలో ప్రతిఓక్కరికి మేలు జరగాలని శ్రీ బావిగి భద్రేశ్వర స్వామి ని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ స్వప్న పరిమళ్ గుప్త, కౌన్సిలర్ బంటారం లావణ్య, నాయకులు పట్లోళ్ల నర్సింలు, సాయిపూర్ బాల్ రెడ్డి, పటేల్ కిరణ్, కౌన్సిలర్లు ప్రభాకర్ గౌడ్, బోయరవి, వెంకన్నగౌడ్, వీరశైవ సమాజం సభ్యులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బలైతున్న కార్మికులు




లేవంటే అతిశయోక్తి కాదు. అందుకే ప్రజలలో ఉన్న అభిప్రాయం ప్రకారం... "లేబర్ చట్టాలు ఉన్నోడికి, అధికార దర్పానికి చుట్టాలని, గరీబోడికి, కార్మికుడికి మాత్రం వాళ్ల జీవితాలను చిదిమేసే చట్టబండలు!"

**ఓవైపు పేదోడి చావుకి రేటు కడుతున్న బిల్డర్లు... మరోవైపు కాసులకు కక్కుర్తి పడుతున్న అధికారులు...!?**

"ఈ మధ్యకాలంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో భవన నిర్మాణరంగం శరవేగంగా పరుగు పెడుతోంది. ప్రపంచ స్థాయి నిర్మాణరంగ సంస్థలు శేర్లింగంపల్లి ప్రాంతానికి విచ్చేసి 20 అంతస్తులు, 30 అంతస్తులను సైతం తోసిరాజని ఏకంగా 50 అంతస్తుల వరకు భారీ నిర్మాణాలను కొనసాగిస్తున్నారంటే నిర్మాణరంగం ఏ స్థాయిలో ఊపు అందుకుందో ఊహించవచ్చు. దీంతో దేశంలోనే మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, చత్తీస్ ఘడ్, ఝూరండ్, ఒరిస్సా, బుందేలండ్ తదితర రాష్ట్రాలనుండి వేల సంఖ్యలో కార్మికులు ఇక్కడికి వచ్చేస్తూ భవన నిర్మాణ రంగంలో కొనసాగుతున్నారు. అయితే ఆయా రాష్ట్రాలలోని కొన్ని దళారుల వ్యవస్థలు, అక్రమ ముఠాలతో పరిచయాలను పెంచుకుంటున్న స్థానిక బిల్డర్లు వారికి డబ్బులు ఎరగావేసి అక్రమ మార్గంలో కార్మికులలో తమ ప్రాజెక్టులకు డంపు చేసుకుంటున్నారు. దురదృష్టం ఏమిటంటే ఇట్టి విషయాలపై నిశితంగా నిఘాలు పెట్టాల్సిన కార్మిక చట్టాలు, లేబర్ కమిషనర్ కార్యాలయాలు ముందే ఓ 'రేటు'ను ఫిక్స్ చేసుకొని తమ విద్య ధర్మాన్ని నోట్ల కట్టలుగా మార్చుకుంటున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. వేల సంఖ్యలో విచ్చేస్తున్న కార్మికులకు వారు పనిచేసే ప్రదేశాలలో ఎలాంటి వసతులు కల్పించబడ్డాయి, ఎలాంటి భద్రతా ప్రమాణాలను పాటిస్తున్నారు, కార్మికుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలేవి అనే కోణంలో ఏ ఒక్క యంత్రాంగ వ్యవస్థ కనీస పర్యవేక్షణ చేపట్టిన దాఖలాలు లేవంటే తప్పకుండా ఇది ఆందోళన కలిగించే అంశమే! కార్మికుల భద్రతకు పెద్దపీట వేస్తూ వారికి కొమ్ముగాయాల్సిన లేబర్ కమిషనర్ కార్యాలయాలు కార్మికులు చనిపోతే సెటిల్మెంట్ చేసే అడ్డాలుగా మారాయేతప్ప ఏ కోశానా సామాన్యుడికి న్యాయం అందించే ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించడం లేదని శేరిలింగంపల్లి వాసులు దుయ్యబడుతున్నారు. ఈ మధ్యకాలంలో చందానగర్ పరిధిలో జరిగిన కార్మికుడి దుర్మరణం, అయ్యప్ప సొసైటీ పరిధిలో చోటుచేసుకున్న దారుణ మరణం, ఏప్రిల్ 5న లింగంపల్లి క్యాండియర్ క్రిసెంట్ అపార్ట్మెంట్ లో 30వ అంతస్తు నుండి క్రిందపడి దుర్మరణం చెందిన సంఘటనలో సైతం ఓ 'రేటు' తదనంతర సెటిల్మెంట్ తప్ప ఎక్కడ కార్మిక భద్రతకు ప్రాధాన్యత లభించినట్టుగానే, లేబర్ కమిషనర్ కార్యాలయం నుండి అధికారులు విచ్చేసి నిజాయితీగా కార్మికుడి పక్షం వహించినట్టుగాని కనిపించకపోవడం శోచనీయమని భవన నిర్మాణ రంగ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**రాజకీయాలపై రాష్ట్ర సర్కారుకు ఉన్న ఆసక్తి... రాజ్యాంగ వ్యవస్థలపై లేదు - సిపిఎం**

గత రెండు నెలలుగా దేశవ్యాప్తంగా జరగనున్న పార్లమెంటు ఎన్నికల గురించే అధికార పక్షం, విపక్షాలు తీక్షణంగా ఆలోచిస్తున్నాయని, ఏం చేసైనాసరే ఎన్నికలలో విజయం సాధించాలని మల్లగుల్లాలు పడుతున్నాయని శేరిలింగంపల్లి సిపిఎం నేత కొంగర కృష్ణ ఆరోపిస్తున్నారు. హోటళ్లను ఎలా ప్రలోభ పెట్టాలి... డబ్బులను ఎలా వెదజల్లాలి... విపక్షాలపై ఎలా దుమ్మెత్తి పోయాలి అన్న ధ్యాస తప్ప... రాష్ట్ర సర్కారుకు పేదలపై, కార్మిక వ్యవస్థ పై, తమ ఆధీనంలో పనిచేసే ప్రభుత్వ యంత్రాంగ వ్యవస్థలపై కనీస అవగాహన లేదని ఆయన దుమ్మెత్తి పోశారు. రాష్ట్రంలో ఏం జరుగుతుందో ప్రభుత్వ పెద్దలకే తెలియనప్పుడు... ఇక అధికారులు మాత్రం ప్రజల కోసం ఎందుకు పని చేస్తారని ఆయన ఆరోపించారు. నిరుపేదలు ఏదైనా ఒక పనిని మొదలు పెడితే ఓవైపు ప్రభుత్వ యంత్రాంగం, క్రింది స్థాయి అధికారులు, స్థానిక లీడర్లు, పోటీదారులు ఇష్టం వచ్చిన రీతిన వేధింపులకు గురిచేసి జీవితంలో మళ్లీ అలాంటి ఆలోచనను ఊహించాలంటేనే హడలెత్తిపోయేలా మూకుమ్మడి దాడులకు తెగబడుతున్న అధికార, అసాంఘిక వ్యవస్థలు మరి ఉన్నోడి విషయంలో ఉల్లి పొర మందమైనా పట్టించుకోక పోవడం ఎంతవరకు సమంజసం అని ప్రజా సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. శేరిలింగంపల్లి ప్రాంతంలో ప్రతిరోజు అనధికారికంగా వందల సంఖ్యలో ఇతర ప్రాంతాల నుండి కార్మికులు వచ్చి చేరుతున్నారని, వారు ఎందుకు వస్తున్నారు, ఎక్కడి నుంచి వస్తున్నారు, ఏ ఉపాధిని పొందుతున్నారనే కనీస సమాచారం ప్రభుత్వ అధికారుల వద్ద లేదనేది అక్షర సత్యమని, వారికి కావాల్సింది అందితేచాలు, ఎవడు ఏమైపోతే మాకేంటి అనే ధోరణిలో ప్రస్తుతం ప్రభుత్వ వ్యవస్థ కొనసాగుతుండడం దౌర్భాగ్యం కృష్ణ తదితరులు ఎద్దేవా చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి శేరిలింగంపల్లి పరిధిలో కొనసాగుతున్న భవన నిర్మాణ రంగ వ్యవస్థలో ఉన్న లోపాలను సరిదిద్ది కార్మికుల జీవితాలలో వెలుగును నింపాల్సిన కనీస బాధ్యతలు శేరిలింగంపల్లి ప్రజలు ఎత్తిచూపుతున్నారు.

## పంచాంగ శ్రవణం కన్నా రాజ్యాంగ పఠనం మిన్న అను అంశంపై చర్చ

**కాప్రా, ఏప్రిల్ 9 (జనంసాక్షి) :** పంచాంగ శ్రవణం కన్నా రాజ్యాంగ పఠనం మిన్న అను అంశంపై చర్చ, రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ కార్యక్రమం మంగళవారం జయప్రకాష్ అధ్యక్షతన, గొడుగు యాదగిరిరావు పర్యవేక్షణలో కమలానగర్ లోని సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్ర రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది ప్రకృతి పరమైన పండగ అని అన్నారు. బ్రాహ్మణులు ప్రజలను తమ అధిపత్యంలోకి తీసుకోవడానికి పంచాంగాన్ని జోడించారన్నారు. దాని ఫలితంగా ప్రజల్లో వైశాల్యాలు ఏర్పడి మూఢనమ్మకాల్లో కొట్టుమిటాడుతున్నారన్నారు. సాంప్రదాయ పార్టీలకు అత్యధిక మెజార్టీతో పరిపాలన ఇస్తే పూర్తిగా రాజ్యాంగం మౌలిక సూత్రాలని మార్చివేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు సావిత్రి కర్రె మల్లేశం ప్రసాద్ బాబు నర్సింగ్ రావు జయరాజు సురేష్ కోమటి రవి లక్ష్మయ్య బీపీ చారి శివరామకృష్ణ చంద్రశేఖర్ శ్రీమన్నారాయణ శారద గోవిందరావు గగన్ కుమార్ నరసింహారావు నర్సింగ్ రావు మున్నికృష్ణన్ వెంకటేశ్వరరావు రషీద్ రాజమల్లు బాలు మల్లేశం రుక్కయ్య కృపాసాగారు శ్రీనివాస్



## గ్రామాలలో ఉగాది పంచాంగ సందడి



**మొయినాబాద్, ఏప్రిల్ 09,(జనం సాక్షి):** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఉగాది పండుగను మంగళవారం ప్రజలు తమ ఇళ్లల్లో సంతోషంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వచ్చడిలో పులువు, తీపి, చేతు, కారంతో కూడిన పచ్చడిని ఆరగించి దేవాలయాల వద్ద పూజారులతో పంచాంగ శ్రవణాన్ని చదివించారు. రాశులను బట్టి ప్రజల సంపద, ఖర్చులను తెలిపారు. అదే విధంగా భక్తులు గోమాతలకు పూజలు నిర్వహించి పోలేలు తినిపించారు. హిమాయత్నగర్లో పంచాంగ శ్రవణంలో రవియాదవ్, శ్యామ్రావు, కుమ్మరి దర్శన్, మల్లేష్యాదవ్, రాఘవేందర్యాదవ్, మహేషుదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేయడం అబినందనీయం

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు ఏప్రిల్ 9(జనంసాక్షి) :** చలివేంద్రం ఏర్పాటు చేయడం అబినందనీయమని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తాండూరు పట్టణం మార్కెట్ యాడ్ లో కట్కం వీరయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు కట్కం తిమ్మయ్య ,కట్కం వీరేదర్ ఆద్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పూజలు నిర్వహించి చలివేంద్రం ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాలనీ దృష్టిలో ఉంచుకొని గత 15 సంవత్సరాలుగా చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నారని కట్కం కటుంబ సభ్యుల అబినందించారు. అదేవిధంగా కట్కం కుటుంబ సభ్యులు సొంత ఖర్చుతో చలివేంద్రం నిర్వహించడం సంతోషకరమన్నారు. ఆర్యవైశ్యులు సేవ చేయడంలో ముందుంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు కట్కం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాప్రా గాంధీ నగర్‌లో సామూహిక ఉగాదోత్సవం..



**కాప్రా, ఏప్రిల్ 9 (జనంసాక్షి) :** గాంధీనగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గాంధీనగర్ కమ్యూనిటీ హాల్, బంగారు మైసమ్మ ఆలయంలో ఉగాది వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించి ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. శ్రీ క్రోధి నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డి శివరామకృష్ణ, సిపిఎం నాయకులు కురునెల్లి వెంకట్, కాంగ్రెస్ నాయకులు, గాంధీనగర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ, నాయకులు టి శ్రీహరి, జి బాలయ్య, జి రామచందర్, జి కృష్ణ, ఎన్ యాదగిరి, బాలరాజ్, జి కృష్ణ, హరి, శ్రీకాంత్, ఎం ప్రసాద్, గౌతమ్, బి రాకేష్, నవీన్, జస్వంత్, జి అశోక్, చిన్న, దయానంద్, శివ, డి శ్రీకాంత్, సుమన్, దీపక్, రిత్విక్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ క్రోధి నామ సంవ్సరంలో అందరు సంతోషంగా ఉండాలి

### విశ్వకర్మ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహ్మాచారి.



**మొయినాబాద్,ఏప్రిల్ 09,(జనం సాక్షి):** శ్రీ క్రోధి నామ సంవత్సరంలో ప్రజలందరు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని మొయినాబాద్ మండల విశ్వకర్మ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహ్మాచారి పేర్కొన్నారు. ఉగాది పండుగను పురస్కరించుకోని మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామంలో విశ్వకర్మ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరికి ఉగాది పచ్చడి పంచిపెట్టారు. ఆయన మాట్లాడుతూ ఉగాది పండుగను కులమతాలకు, పార్టీలకు అతీతంగా పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఉగాది అంటేనే తెలుగు ప్రజలకు కొత్త సంవత్సరం వచ్చిందనే అర్థం అని తెలిపారు. ఈ సంవత్సరంలో ప్రజలందరూ లాభాలు, నష్టాలు అనుభవిస్తు పంటలను అధికంగా పండించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆపదలో వెన్నంటి ఉండే నాయకుడు ఆపద్బాంధవుడు

**అన్న అంటే నేనున్నానంటాడు ఎస్ నారాయణ రెడ్డి.**

**నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం.**

**పెద్దేముల్ ఎఫ్ ఎస్ సి ఎస్ డైరెక్టర్ మంబాపూర్ ఎస్.నారాయన్ రెడ్డి.**



**తాండూరు ఏప్రిల్ 9(జనంసాక్షి)** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన యసని లక్ష్మి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ రెండు రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎస్ నారాయణరెడ్డి భర్త యాసను బోనయ్యకు తన వంతు ఆర్థిక సాయం రూ. 5వేలు అందజేశారు. అదేవిధంగా మంగళవారం ఉదయం వడ్డే ఎల్లప్ప అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని నారాయన్ రెడ్డి అన్న యువసేన సభ్యుల ద్వారా విషయం తెలుసుకున్న పెద్దేముల్ ఎఫ్ ఎస్ సి ఎస్ డైరెక్టర్ ఎస్ నారాయణ రెడ్డి మంగళవారం ఉదయం మృతుని ఇంటికి వెళ్లి పరామర్శించి వారి కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యుల చేతికి అందజేశారు. దీంతో అయా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో,ఎండీ మైపుస్, యద్దప్ప,శ్రీను, దస్తప్ప ,ఎల్లప్ప,రాములు,తదితరులు ఉన్నారు.